జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION
నిజామాబాద్ బుధవారం 30 సెప్టెంబర్ 2026 సంపుటి : 17 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558
శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి
Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967



# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

## అక్రమంగా 'సీఎంఆర్' విక్రయం

## బకాయి చెల్లింపు కోసం రేషన్ బియ్యానికి ఎసరు

## జిల్లాలో రైస్ మిల్లర్ల దందా



జిల్లాలో రైస్ మిల్లర్ల మాయాజాలం, రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతోంది. కొందరు మిల్లర్లు ఒక అక్రమాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరో అక్రమానికి పాల్పడుతున్నారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బకాయి బియ్యం కోసం రేషన్ దందాకు తెర లేపుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని మరాడించిన తర్వాత బయట విక్రయించుకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఆ బియ్యాన్ని భర్తీ చేసేందుకు పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల జిల్లాలో భారీగా పట్టుబడుతున్న రేషన్ బియ్యం ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని మరాడించి సీఎంఆర్ రూపంలో సర్కారుకు తిరిగి ఇవ్వడానికి మిల్లర్లకు ఎక్కువ ఖర్చువుతుంది. అదే రేషన్ బియ్యాన్ని దొడ్డిదారిన కొనుగోలు చేసి ప్రభుత్వానికి బకాయిగా అందిస్తే క్వింటాలుకు రూ.2300కు మించదు. ఈ లెక్కన మిల్లరుకు క్వింటాలుకు రూ.1000 నుంచి 1200 వరకు మిగులుతోంది.దీన్ని దృష్టిలో ఉంచుకున్న కొందరు మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బకాయిల కోసం రేషన్ బియ్యాన్ని ఎంచుకుంటున్నారు. ఇందుకు కొందరు అధికారులు, దళారులు మిల్లర్లకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా దళారులు రేషన్ డీలర్ల నుంచి మిగిలిన బియ్యాన్ని కొనుగోలు చేస్తూ మిల్లర్లకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లబ్ధిదారుల నుంచి కూడా కొనుగోలు చేస్తూ మిల్లర్లకు అప్పగిస్తున్నట్లు సమాచారం. జిల్లాలో సీఎంఆర్ ఇవ్వని 51 మంది మిల్లర్లపై ఇప్పటికే కేసులు నమోదయ్యాయి. మరి కొందరికి సీఎంఆర్ ఇవ్వడానికి గడువు ఉంది. బకాయి బియ్యం రికవరీపై ప్రభుత్వం సీరియస్‌గా ఉండటంతో కొందరు మిల్లర్లు చౌక ధరల బియ్యాన్ని కొనుగోలు చేస్తూ ప్రభుత్వానికి తిరిగి ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఉన్నతాధికారులు స్పందించి పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా, మిల్లర్లు అక్రమాలకు పాల్పడకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు

## వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర

### జర్నలిజం ఒక సామాజిక సేవ.. వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వహించాలి

### ప్రజలకు సరైన దిశానిర్దేశం చేయాలి.. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి



**బాన్సువాడ, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** జర్నలిజం కేవలం వృత్తి మాత్రమే కాదని, అది ఒక సామాజిక సేవ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని సూచించారు. సమాజానికి సరైన దిశానిర్దేశం చేయడంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. బాన్సువాడలోని ఎస్‌ఆర్‌ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణా తరగతుల కార్యక్రమానికి మంగళవారం పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు ముందుండాలని అన్నారు. ఎలాంటి ఆశలు, ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తూ, సమాజంలోని సమస్యలను సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించడంతో పాటు, వారి సమస్యలకు పరిష్కారం లభించేలా మీడియా తన వంతు పాత్ర పోషించాలని అన్నారు.

## ఉమ్మడి జిల్లా ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలు



### 625 మంది క్రీడాకారుల ఉత్సాహభరిత పాల్గొనడం..

### రాష్ట్రస్థాయి పోటీలకు జట్ల ఎంపిక

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** ఖో-ఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారుల ఎంపిక కోసం జూనియర్, సీనియర్ బాలబాలికల ఎంపిక పోటీలు మంగళవారం కామారెడ్డిలో ఉత్సాహభరితంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ ఎంపిక పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఎంపిక పోటీలలో జూనియర్, సీనియర్ విభాగాలకు చెందిన సుమారు 625 మంది క్రీడాకారులు పాల్గొని

## నకిలీ డాక్టర్లు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం.....!

అర్హతలుండవు..
అనుమతులుండవు..
వసతులు చక్కగా ఉండవు.. కానీ
వైద్యం చేసి జేబులు నింపుకుంటారు



# రోబోటిక్ సాంకేతికతతో మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు

**అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తెస్తున్న యశోద ఆసుపత్రి**
**మోకాలి పరిస్థితికి అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో శస్త్రచికిత్సలు**
**వెయ్యికి పైగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించా డాక్టర్ వినయ్‌కుమార్**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** మారుతున్న వైద్య రంగానికి అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు యశోద ఆసుపత్రి కృషి చేస్తోందని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినయ్‌కుమార్ తెలిపారు. గత 35 సంవత్సరాలుగా యశోద ఆసుపత్రి ప్రజలకు ఆధునిక వైద్య సేవలను అందిస్తూ, వైద్య రంగంలో నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటోందన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని యశోద ఆసుపత్రి పేషంట్ కేర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ వినయ్‌కుమార్ మాట్లాడారు. మోకాలి మార్పిడి శస్త్రచికిత్సల్లో ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన రోబోటిక్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా శస్త్రచికిత్సలను మరింత కచ్చితత్వంతో నిర్వహించే అవకాశం ఏర్పడిందని వివరించారు. గతంలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స కొంత క్లిష్టమైన ప్రక్రియగా ఉండేదని, అయితే ఆధునిక రోబోటిక్ సాంకేతికత అందుబాటులోకి రావడంతో రోగి మోకాలి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి, దానికి అనుగుణంగా శస్త్రచికిత్సను ప్రణాళికాబద్ధంగా నిర్వహించే అవకాశం కలుగుతోందన్నారు. రోగి మోకాలి నిర్మాణం, పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని శస్త్రచికిత్సకు అవసరమైన ప్రణాళిక రూపొందించడం ద్వారా శస్త్రచికిత్సలో కచ్చితత్వాన్ని పెంచేందుకు ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని తెలిపారు.

**వెయ్యికి పైగా శస్త్రచికిత్సలు**

తాను ఇప్పటివరకు వెయ్యికి పైగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు డాక్టర్ వినయ్‌కుమార్ తెలిపారు. శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగుల నుంచి సంతృప్తికరమైన స్పందన లభిస్తోందన్నారు. మోకాళ్ల సమస్యలతో బాధపడుతున్న రోగులకు ఆధునిక వైద్య విధానాలపై అవగాహన కల్పించడం, అవసరమైన వారికి నిపుణుల సలహాలు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు. రోబోటిక్ సాంకేతికతను వైద్యుల అనుభవానికి తోడ్పడే ఆధునిక సాధనంగా ఉపయోగించుకుంటూ, ప్రతి రోగి పరిస్థితికి అనుగుణంగా శస్త్రచికిత్సను ప్రణాళిక చేయవచ్చని ఆయన వివరించారు. ఆధునిక వైద్య సదుపాయాలను జిల్లా ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా ఇలాంటి సాంకేతికతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

**శస్త్రచికిత్సతో ఇబ్బందులు తొలగాయి**

ఈ సందర్భంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న కామారెడ్డి ప్రాంతానికి చెందిన రాజారెడ్డి, అంతంపల్లికి చెందిన




రాకేష్ తమ అనుభవాలను విలేకరులతో పంచుకున్నారు. డాక్టర్ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో తమకు మోకాలి మార్పిడి శస్త్రచికిత్స జరిగిందని వారు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడవగలుగుతున్నామని పేర్కొన్నారు. మోకాళ్ల సమస్య కారణంగా రోజువారీ కార్యకలాపాల్లో ఎదురైన ఇబ్బందులు శస్త్రచికిత్స అనంతరం తగ్గాయని వారు తెలిపారు. ఆధునిక వైద్య సాంకేతికతతో చికిత్స అందించడం వల్ల తమకు ఎంతో ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు మరింత చేరువ కావడం వల్ల మోకాళ్ల సమస్యలతో బాధపడుతున్న వారికి నిపుణుల వైద్య సలహాలు, చికిత్సా విధానాలపై అవగాహన పెరుగుతుందని వైద్యులు తెలిపారు.

# ఉచిత కంటి పరీక్షలకు విశేష స్పందన




**43 మందికి కంటి పరీక్షలు.. 31 మంది ఆపరేషన్లకు రిఫర్**

**బీర్కూర్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రెగ్యులర్ ఉచిత కంటి పరీక్షలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా కంటి వైద్య సహాయకులు సతీష్ ఆధ్వర్యంలో మొత్తం 43 మంది పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం కంటి శస్త్రచికిత్స అవసరమున్న 31 మందిని బోధన్ లయన్స్ ఆసుపత్రికి ఆపరేషన్ల కోసం రిఫర్ చేశారు. అవసరమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పలువురు గ్రామీణులు లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు. ముఖ్యంగా వయస్సు పైబడిన వారు చూపు మందగించడం, కంటి నొప్పి, మసకబారడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేత్రి కిరణ్, లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, సీనియర్ లయన్ మేకల విఠల్, లయన్ సభ్యులు మేరు భరత్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం ఉచిత వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ఫరీద్‌పేట్‌లో బెల్టు షాపుల వేలం కథనంపై స్పందించిన ఎక్సైజ్ శాఖ

**గ్రామానికి వెళ్లి వివరాలు సేకరించిన అధికారులు.**
**బెల్టు షాపులకు వేలం నిర్వహించరాదని స్పష్టీకరణ**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** పాల్వంచ మండలంలోని ఫరీద్‌పేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బెల్టు షాపుల వేలం నిర్వహిస్తున్నారంటూ వెలువడిన వార్తా కథనంపై జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించారు. ఈ విషయాన్ని పరిశీలించేందుకు కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారి ముకుంద రెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌హెచ్‌ఓ విజయ సిద్ధార్థ, ఎస్సై కిరణ్ తమ సిబ్బందితో కలిసి ఫరీద్‌పేట్ గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. అధికారులు అక్కడికి చేరుకునే సమయానికి పంచాయతీ కార్యాలయం వద్ద ఎవరూ లేకపోవడంతో, గ్రామానికి సంబంధించిన వివరాలను స్థానికంగా ఉన్న వీడీసీకి సంబంధించిన బాలరాజ్ గౌడ్ను అడిగి తెలుసుకున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో ఏదైనా సమావేశం జరిగిందా అని అధికారులు ప్రశ్నించగా, గ్రామానికి సంబంధించిన సమావేశం జరిగినట్లు ఆయన వివరించినట్లు పేర్కొన్నారు. అదే సమయంలో బెల్టు షాపులకు సంబంధించి ఎలాంటి వేలంపాట నిర్వహించారా అని ఎస్సై కిరణ్ ప్రశ్నించగా, అలాంటి వేలం పాటలు ఏవీ నిర్వహించలేదని బాలరాజ్ గౌడ్ తెలిపినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో బెల్టు షాపుల వేలం అంశంపై వచ్చిన సమాచారాన్ని అధికారులు స్థానికంగా పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

**బెల్టు షాపులకు వేలం నిర్వహించరాదు**

గ్రామాల్లో బెల్టు షాపులకు సంబంధించి ఎలాంటి వేలం పాటలు నిర్వహించరాదని ఎక్సైజ్ శాఖ అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు లేదా బెల్టు షాపుల నిర్వహణకు సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. గ్రామాల్లో మద్యం విక్రయాలకు సంబంధించి అనధికారికంగా ఎలాంటి వేలాలు, ఒప్పందాలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రజలు సహకరించాలని ఎక్సైజ్ అధికారులు సూచించారు. బెల్టు షాపుల పేరుతో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే సంబంధిత ఎక్సైజ్



అధికారులకు తెలియజేయాలని కోరారు. ఫరీద్‌పేట్ గ్రామంలో బెల్టు షాపుల వేలం జరిగిందన్న ప్రచారంపై ఎక్సైజ్ శాఖ అధికారులు స్వయంగా గ్రామానికి వెళ్లి విచారణ జరిపి, అలాంటి వేలం నిర్వహించలేదని స్థానికుల నుంచి సమాచారం సేకరించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వహణ, వేలం పేరుతో జరిగే కార్యకలాపాలపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు అధికారులు పేర్కొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు అంగన్‌వాడీలే పునాది



**సేవా సంకల్ప అభియాన్‌లో ఘనంగా సన్మానం.. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజు**

**నస్రుల్లాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీ టీచర్ల సేవలు ఎంతో కీలకమైనవని బీజేపీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజు అన్నారు. సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన నీలం చిన్నరాజు అంగన్‌వాడీ టీచర్లను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంగన్‌వాడీ టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, పోషకాహారం, బాలల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సమాజంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న వారిని గుర్తించి గౌరవించడమే సేవా సంకల్ప అభియాన్ ప్రధాన ఉద్దేశమని నీలం చిన్నరాజు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారికి మరింత భద్రత కల్పించేందుకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంగన్‌వాడీ టీచర్లను సన్మానించడం ద్వారా వారి సేవలను గుర్తించడంతో పాటు మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలందించేలా ప్రోత్సాహం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు చందూరి హన్మండ్లు, లక్ష్మీనారాయణ, వడ్ల సతీష్, లక్ష్మన్, నాగరాజు, శేఖర్, మలేష్, సుబ్రహ్మణ్యస్వామి, అతుకురు సాయిలు, సురేష్, వెంకన్న, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌వాయి సబ్‌సెంటర్‌లో ఏఎన్‌సీ డే శిబిరం





**డాక్టర్ సురేష్ మెడికల్ ఆఫీసర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)** ఉప్పల్‌వాయి సబ్‌సెంటర్ పరిధిలో ఏఎన్‌సీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, మందుల వినియోగం మరియు ప్రసవానికి ముందస్తు ప్రణాళికపై అవగాహన కల్పించారు. గర్భిణీలకు రక్తపోటు, బరువు, హిమోగ్లోబిన్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. అలాగే క్రమం తప్పకుండా ఏఎన్‌సీ పరీక్షలకు హాజరు కావడం, ఐరన్--ఫోలిక్ యాసిడ్ మాత్రలను సక్రమంగా తీసుకోవడం, టీకాలు వేయించుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గర్భధారణ సమయంలో కనిపించే ప్రమాద సంకేతాలను గుర్తించి, వాటి విషయంలో వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రతి గర్భిణీకి సురక్షితమైన ప్రసవం కోసం ముందస్తు బర్త్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. రమ్యశ్రీ, ఆశా కార్యకర్తలు సవిత, పద్మ పాల్గొని గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలు మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.

# అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం







**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 29** లింగంపేట మండల కేంద్రంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ లింగంపేట మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్ గారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, చిన్న పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. గర్భిణులు, బాలింతలు, మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య పరిరక్షణకు వారు చేస్తున్న సేవలు అమూల్యమైనవని ప్రశంసించారు. సేవా సంకల్ప అభియాన్ ముఖ్య ఉద్దేశం సమాజంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న వారిని గుర్తించి గౌరవించడమేనని ఆయన పేర్కొన్నారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి, వారికి మరింత భద్రత కల్పించేందుకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సన్మానం వారి బాధ్యతను మరింత పెంచుతుందని, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాని దత్తు రాములు, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రాజారాం బాలయ్య, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట రమేష్, లింగంపేట పట్టణ అధ్యక్షులు నరేష్ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఆహ్వానం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)** జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ), న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి దేవేంద్ర కుమార్ నిమ్ కామారెడ్డి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవేంద్ర కుమార్ నిమ్ ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్‌తో కలిసి తదుపరి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గాంధారి మండలానికి బయలుదేరారు.

# విద్యార్థి దశను సద్వినియోగం చేసుకోవాలి

**ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలి.. పోచారం శ్రీనివాసరెడ్డి**

**విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం అలవర్చుకోవాలి**



**బీర్కూర్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైనదని, ఈ దశలో లభించే సమయాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌కు బలమైన పునాది వేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించేందుకు పట్టుదలతో కష్టపడి చదవాలని సూచించారు. మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ వేడుకలకు పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

**పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..**

విద్యార్థులు తమ భవిష్యత్‌పై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఏ రంగంలో రాణించాలనుకుంటున్నారో ముందుగానే నిర్ణయించుకుని, ఆ లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని సూచించారు. జీవితంలో విజయాన్ని సాధించేందుకు కేవలం చదువు మాత్రమే కాకుండా క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ మంచి నడవడికను అలవర్చుకోవాలని తెలిపారు. విద్యతో పాటు సమాజం పట్ల బాధ్యత, ఇతరుల పట్ల గౌరవం, సేవాభావం వంటి విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అవకాశాలు అనేకంగా ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు తమ ప్రతిభను నిరంతరం మెరుగుపరుచుకోవాలని అన్నారు.
చదువులో ప్రతిభ కనబరచడంతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని పోచారం శ్రీనివాసరెడ్డి సూచించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు. కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రదర్శించగా, పోచారం శ్రీనివాసరెడ్డి వాటిని ఆసక్తిగా తిలకించి విద్యార్థులను అభినందించారు.

**కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ..**

విద్యార్థుల భవిష్యత్‌కు అవసరమైన విద్యాబోధనతో పాటు వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు కళాశాల తరఫున వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నూతనంగా కళాశాలలో చేరిన విద్యార్థులు సీనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ విద్యాభ్యాసంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా కళాశాల విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. విద్యార్థులు పాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. కార్యక్రమంలో బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర







**జర్నలిజం ఒక సామాజిక సేవ.. వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వహించాలి**

**ప్రజలకు సరైన దిశానిర్దేశం చేయాలి.. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి**

**బాన్సువాడ, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** జర్నలిజం కేవలం వృత్తి మాత్రమే కాదని, అది ఒక సామాజిక సేవ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని సూచించారు. సమాజానికి సరైన దిశానిర్దేశం చేయడంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. బాన్సువాడలోని ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణా తరగతుల కార్యక్రమానికి మంగళవారం పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు ముందుండాలని అన్నారు. ఎలాంటి ఆశలు, ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తూ, సమాజంలోని సమస్యలను సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించడంతో పాటు, వారి సమస్యలకు పరిష్కారం లభించేలా మీడియా తన వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఒక వార్త సమాజంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్నందున, వార్తలను ప్రచురించే ముందు వాస్తవాలను పూర్తిగా నిర్ధారించుకోవడం అత్యంత ముఖ్యమని పోచారం పేర్కొన్నారు. వార్తల విషయంలో నిజానిజాలను పరిశీలించి, ఆధారాలతో కూడిన సమాచారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. తొందరపాటుతో లేదా నిర్ధారణ లేకుండా వార్తలను ప్రచురించడం వల్ల సమాజంలో అపోహలు ఏర్పడే అవకాశం ఉందని, అందువల్ల జర్నలిస్టులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా వ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉందని పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. పాలకులు, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టులు వ్యవహరిస్తారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడంతో పాటు, ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లే బాధ్యత కూడా మీడియాపై ఉందన్నారు. ప్రజా ప్రయోజనాలను ప్రధానంగా తీసుకుని వాస్తవాధారిత వార్తలను అందించాలని ఆకాంక్షించారు.

**మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలు**

ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో మీడియా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని పోచారం అన్నారు. ముఖ్యంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియా విస్తరణతో సంఘటనలు జరిగిన వెంటనే సమాచారం ప్రజలకు చేరుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు, మారుతున్న మీడియా రంగానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధునిక జర్నలిజంలో వస్తున్న మార్పులు, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, వార్తల సేకరణ, వాస్తవ నిర్ధారణ వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వృత్తిపరమైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా మరింత నాణ్యమైన జర్నలిజాన్ని అందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత**

బాన్సువాడ నియోజకవర్గంలో జర్నలిస్టుల సంక్షేమానికి గతంలోనే ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. సుమారు ఎనిమిదేళ్ల క్రితమే బాన్సువాడలో సుమారు 60 మంది రిపోర్టర్లకు ఇళ్ల స్థలాలతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రతకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మీడియా రంగంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు వృత్తి విలువలను కాపాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలని పోచారం శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు నిజమైన సమాచారం అందించడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, సమాజంలో చైతన్యం కల్పించడం ద్వారా జర్నలిస్టులు తమ వృత్తికి మరింత గౌరవాన్ని తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలు

**625 మంది క్రీడాకారుల ఉత్సాహభరిత పాల్గొనడం..**

**రాష్ట్రస్థాయి పోటీలకు జట్ల ఎంపిక**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** ఖో-ఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారుల ఎంపిక కోసం జూనియర్, సీనియర్ బాలబాలికల ఎంపిక పోటీలు మంగళవారం కామారెడ్డిలో ఉత్సాహభరితంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ ఎంపిక పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఎంపిక పోటీలలో జూనియర్, సీనియర్ విభాగాలకు చెందిన సుమారు 625 మంది క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. బాలురు, బాలికలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం క్రీడాకారులతో సందడిగా మారింది. వివిధ దశల్లో క్రీడాకారుల ప్రతిభను పరిశీలించిన అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి జిల్లా జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారుల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో 15 మంది పురుషులు, 15 మంది మహిళా క్రీడాకారులు చొప్పున ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్లకు ఎంపిక కానున్నారు. వీరు రాబోయే రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున పాల్గొని తమ ప్రతిభను చాటనున్నారు.

**రాష్ట్రస్థాయి పోటీలకు సన్నద్ధం**

జూనియర్ స్థాయి రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలు అక్టోబర్ 15 నుంచి 17వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే సీనియర్ స్థాయి రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలు అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు నల్గొండ జిల్లా హాలియలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేసి ఉమ్మడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఖో-ఖో క్రీడకు గ్రామీణ ప్రాంతాల్లోనూ మంచి ఆదరణ ఉందని, ఇటువంటి ఎంపిక పోటీల ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. క్రీడాకారులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ ఎంపిక పోటీల కార్యక్రమంలో ఖో-ఖో అసోసియేషన్ చైర్మన్ బిల్ల అనిల్, అధ్యక్షులు జి.వి. భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.డి. అతికుల్లా, కోశాధికారి నోముల మధుసూదన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సుజాతతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్, భాస్కర్ రెడ్డి, లింగం, నరేష్ రెడ్డి, సురేష్, సంజీవ్, సతీష్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# కేదార్నాథ్ దర్శనం మద్దికుంట పీఠాధిపతి



జంగం ప్రభాకర్

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం మద్దికుంట ఆలయ పీఠాధిపతి జంగం ప్రభాకర్ వారి బృందం కేదార్నాథ్ స్వామి దర్శనానికి బయలుదేరిన సందర్భంగా కేదార్నాథ్ గుడి సమీపంలో ల్యాండ్ సైట్లు అంతరాయం వలన రెండు రోజులు పాటు వెయిట్ చేసి తదుపరి మూడో రోజు ప్రయాణం లో భాగంగా కేదార్నాథ్ స్వామి దర్శనం సంపూర్ణంగా పూర్తి చేసుకొని ఈ యొక్క దర్శన భాగ్యం ప్రజల కొరకు ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా అభివృద్ధి చెందాలని లోకకళ్యాణం కోసం యొక్క యాత్రలో భాగంగా కేదార్నాథ్ స్వామిని కోరుకోవడం జరిగిందని ఈ యొక్క యాత్ర తొమ్మిదవ సారి విజయవంతంగా పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణం చేయడం జరిగిందని మద్దికుంట పీఠాధిపతి జంగం ప్రభాకర్ పంతులు తెలిపారు.

# కాలబైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడుతున్న పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి ఘనంగా సింధూర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం గుప్త, పూజారి శ్రీనివాస్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ సహాయకులు నాగరాజు,భరత్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు .

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం

**భగత్‌సింగ్ జయంతి సందర్భంగా సీతలే రమేష్ సేవా కార్యక్రమం**

**బీర్కూర్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని బీర్కూర్‌కు చెందిన సేవాభావి సీతలే రమేష్ మానవతా దృక్పథంతో రక్తదానం చేశారు. నిజామాబాద్‌లోని బ్లడ్ సెంటర్‌కు వెళ్లి తలసేమియా చిన్నారుల కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సీతలే రమేష్ మాట్లాడుతూ.. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు తరచూ రక్తం అవసరమవుతుందని, వారికి రక్తం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. భగత్‌సింగ్ జయంతిని కేవలం వేడుకగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమంతో గుర్తుండిపోయేలా చేసుకోవాలనే ఉద్దేశంతో రక్తదానం చేసినట్లు తెలిపారు. "రక్తం దానం కాదు.. అది మన బాధ్యత" అనే సందేశంతో యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం కల్పిస్తుందని, అందుకే ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ వీలైనప్పుడల్లా రక్తదానంలో భాగస్వాములు కావాలని కోరారు. మన జీవితంలో ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదని, ఉన్నంతకాలం సమాజానికి ఉపయోగపడే కొన్ని మంచి పనులు చేయాలని అన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ఎంతో సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, రక్తదానం, పేదలకు సహాయం, విద్యార్థులకు చేయూత వంటి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించాలని సీతలే రమేష్ ఆకాంక్షించారు. "సేవే మనది.. ప్రతిఫలం ఆ భగవంతునిది" అనే నినాదంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని ఆయన తెలిపారు.



# చిన్నారుల భవిష్యత్తుకు అంగన్‌వాడీల సేవలు అభినందనీయం






సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా

అంగన్‌వాడీ సిబ్బందికి ఘన సన్మానం

బీర్కూర్ మండలంలోని పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు

**బీర్కూర్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నెల రోజుల పాటు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా బీర్కూర్ మండలంలో మంగళవారం 'సేవా సంకల్ప అభియాన్', 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బరంగేఏడిగి, బీర్కూర్, చించోల్లి, దామరంచ గ్రామాల్లో అంగన్‌వాడీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల అభ్యాసం, ఆరోగ్యం, పోషణతో పాటు వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసేందుకు సిబ్బంది చేస్తున్న సేవలను ఈ సందర్భంగా బీజేపీ నాయకులు అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల సంరక్షణలో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. చిన్నారుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన కల్పించడంలో వారి సేవలు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా సమాజంలోని వివిధ వర్గాలకు సేవలను అందించడంతో పాటు, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న వారికి గుర్తింపు, గౌరవం కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బంది తమ విధులను అంకితభావంతో నిర్వహిస్తూ చిన్నారుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక అభ్యాసాన్ని అందించడంతో పాటు, వారి ఆరోగ్యం, పోషణ, మానసిక వికాసానికి మరింత కృషి చేయాలని సూచించారు. సమాజ అభివృద్ధికి విద్య, ఆరోగ్యం ఎంతో కీలకమని, బాల్యంలోనే పిల్లలకు సరైన మార్గదర్శకత్వం అందితే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు. బీర్కూర్ మండల బీజేపీ అధ్యక్షులు నాగేళ్ల సాయికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్, బీజేపీ సీనియర్ నాయకులు లక్కపల్లి పోచుగోండ, మండల ఉపాధ్యక్షుడు హనుమాన్లు, బీజేపీ నాయకులు బీరుగోండ, ప్రవీణ్, పండరి, బలరామ్, బసోల్లో సాయిలు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏకలవ్య మోడల్ స్కూల్ ను సందర్శించిన




మానవహక్కుల కమిషనర్

కేంద్ర పరిశీలకులు దేవేంద్ర కుమార్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** ఏకలవ్య పాఠశాలను మానవ హక్కుల కమిషనర్ మంగళవారం పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న సమస్యలను హాస్టల్ వసతి, తరగతి గదులు, సైన్స్ ల్యాబ్లను, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారము అందించే విధంగా ప్రిన్సిపాల్ పరిశీలించాలని వారు తెలిపారు. పాఠశాల స్థాయిలోనే మంచి విద్యా బోధన అందించి నవ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు పాటుపడాలని కోరారు. వీరి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ప్రభాకర్ ,తహసిల్దార్ రేణుక చౌహన్, మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్, మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి మరియు మండల స్థాయి అధికారులు ఉన్నారు.

# దుర్గామాత షెడ్ నిర్మాణానికి కర్ర పూజ



**కామారెడ్డి టౌన్ , సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో దుర్గామాత ఆలయ షెడ్ నిర్మాణం కోసం మా శక్తి సేన ఆధ్వర్యంలో కర్ర పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దుర్గామాత మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మా శక్తి సేన సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత షెడ్ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మా శక్తి సేన అధ్యక్షుడు లోకోటి రవి వర్మ, ఉప అధ్యక్షుడు వంగల విశ్వం, క్యాషియర్ కడారి రాజశేఖర్తో పాటు సభ్యులు అశోక్, బాలమల్లు, ప్రణీత్, నితిన్ మనోజ్, కడారి మనోజ్, ప్రశాంత్,చిన మహిపాల్ ,జనార్ధన్ రవి కుమార్, జశ్వంత్, శ్రీకర్, సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దుర్గామాత వార్షికోత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.

# నకిలీ డాక్టర్లు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం.....!

అర్హతలుండవు.. అనుమతులుండవు.. వసతులు చక్కగా ఉండవు.. కానీ వైద్యం చేసి జేబులు నింపుకుంటారు

**డోంగ్లీ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** అడిగేవారు లేక వారి ఆటలకు అదుపు లేకుండా ఏళ్ల తరబడి నకిలీ డాక్టర్ల పేరుతో వైద్యం చేస్తూ వైద్య రంగానికి మాయని మచ్చగా మారారు.సరిగ్గా అలాంటి సంఘటనతో లింబూర్ గ్రామశీలో సంచలనంగా మారింది.వైద్యం అంటే జేబులు నింపుకోవడమే తప్ప సేవలు కాదు అన్న చందంగా మారుతుంది. వైద్యాన్ని వ్యాపారంగా చేసుకొని పేద ప్రజల అనారోగ్య సమస్యలను క్యాష్ చేసుకుంటున్నారు.నాణ్యమైన వైద్య సేవలు అందించే రోజులు పోయి కాసుల ఉంటేనే వైద్యం అనే పరిస్థితి నెలకొంది. ఒకవైపు నకిలీ వైద్యులు మరో వైపు అర్హత లేని వైద్యులు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలంలో లింబూర్ గ్రామశీలో నకిలీ డాక్టర్ ల వైద్యరంగం ఉలిక్కిపడినట్లు అయింది..డోంగ్లీ మండలంలోని పలు గ్రామశీలో వైద్యపరంగా వ్యాపార కేంద్రంగా మారిందనడంలో సందేహం లేదు.లింబూర్ గ్రామంలో 2 డాక్టర్ లు ఉన్నారు.అయితే మద్నూర్ నుంచి ఇంకొక డాక్టర్ ప్రతి రోజు వచ్చి పోతుంటాడు లింబూర్ తో పాటు పలు గ్రామాలు రోజు తిరుగుతూ చిన్న టాక్లి, పెద్దటాక్లీ, సిర్పూర్,ప్రతి రోజు తిరుగుతూ,2000 వేల నుంచి 5000 వరకు వైద్య వ్యాపారం జరుగుతుందని అంచనా. పేరు కు,ర్,ఎం,పి,గా,డాక్టర్లు నిర్వహిస్తున్న నిర్వహకులు బిల్లుల రూపంలో రూ,500 నుండి 1000 రూపాలు వరకు వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారని గ్రామ ప్రజలు చెపుతున్నారు,సేవలు వసతులు నామ మాత్రంగా ఉన్న ఫీజులు, పరీక్షల పేరుతో భారీగా బిల్లులు వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ప్రజల ప్రాణాలతో చెలగాటం**

అర్హతలు లేని నకిలీ డాక్టర్లు వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డబ్బే లక్ష్యంగా అమాయక ప్రజలను నమ్మించి వైద్య సేవల పేరుతో కొంతమంది డాక్టర్లు



దండుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు.నకిలీ వైద్యుల కు జిల్లా వైద్యా ధికారులు ఇటు అనుమతులు ఎలా ఇస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికై న ప్రభుత్వ అధికారులు పలు గ్రామాలను తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని పలు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీసీ బస్సులను అడ్డుకున్న విద్యార్థులు

బస్సుల కొరతను పరిష్కరించాలని డిమాండ్

రహదారిపై విద్యార్థుల నిరసన

పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** ఆర్టీసీ బస్సుల కొరతను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు సరిపడా బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కారు. ప్రతిరోజూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆర్టీసీ బస్సులను అడ్డుకుని నిరసన చేపట్టారు. విద్యార్థుల ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల నుంచి కామారెడ్డి పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడి ప్రయాణిస్తున్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు అందుబాటులో లేకపోవడంతో ఉదయం వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. బస్సుల కోసం రోడ్లపై ఎక్కువ సమయం వేచి ఉండాల్సి రావడంతో విద్యార్థులు తరగతులకు ఆలస్యంగా చేరుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం పాఠశాలలు, కళాశాలల ప్రారంభ సమయానికి సరిపడా బస్సులు లేకపోవడంతో ఒకే బస్సులో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. బస్సులు కిక్కిరిసి ఉండటంతో ప్రయాణ సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కొన్నిసార్లు బస్సుల్లోకి ఎక్కేందుకు కూడా అవకాశం లేక వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సమయానికి విద్యాసంస్థలకు చేరుకునేలా ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బస్సులను నడపాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాలను అధికారులు గుర్తించి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరారు. బస్సుల కొరత కారణంగా విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులు ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో కొద్దిసేపు రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు కొంత ఇబ్బందికి గురయ్యారు. విద్యార్థులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వెంటనే అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు అక్కడికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్సుల కొరత, సమయపాలన, అధిక రద్దీ వంటి సమస్యలను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన మార్గాల్లో అదనపు బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు మరోసారి కోరారు. అధికారుల హామీతో విద్యార్థులు తమ ఆందోళనను విరమించడంతో రహదారిపై వాహనాల రాకపోకలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. విద్యార్థుల రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, విద్యార్థుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని స్థానికులు కూడా కోరుతున్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధిక రద్దీ లేకుండా ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని వారు సూచించారు.




# బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు ప్రారంభం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** జర్నలిజం పవిత్రమైన వృత్తి జర్నలిస్టులు నా బిడ్డలతో సమానం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో ఎక్కడా జరగలేదు మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డితెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ తరగతులు మంగళవారం బాన్సువాడలోని ఎస్సార్ ఎం కె డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడలో జరిగిన అభివృద్ధి రాష్ట్రంలో మరెక్కడా జరగలేదని పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దులకు సమీపంలో ఉన్న బాన్సువాడలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం ఎంతో ప్రయోజనకరమన్నారు. సీనియర్ జర్నలిస్టుల అనుభవాలను పంచుకోవడం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చున్నారు .ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రభావం, దాని ఆవిర్భావం, వార్తల విశ్వసనీయత పై జర్నలిస్టులు చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వార్తలు రాసేటప్పుడు వాస్తవాలను నిర్ధారించుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని కాపాడాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. జర్నలిస్టులు వృత్తి పరమైన హద్దులను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుగా పనిచేయడం కత్తి మీద సాము లాంటిదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను నిర్వహిస్తుంటే, జర్నలిస్టులు ప్రజాప్రతినిధుల పనితీరును ప్రజల ముందుకు తీసుకెళ్లే కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి మాట్లాడే అంశాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రజాప్రతినిధులు తప్పు చేసినప్పుడు వాటిని ఎత్తిచూపే బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు.వరదలు, కరువు వంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు సకాలంలో సమాచారాన్ని అందించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. పత్రికల ద్వారా ప్రజలకు అనేక విషయాలు తెలుస్తాయని, జర్నలిజం పవిత్రమైన వృత్తి అని అన్నారు. జర్నలిస్టులు తన బిడ్డలతో సమానమని పేర్కొన్నారు.బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఎల్ నినో ప్రభావంపై జర్నలిస్టులు రాసిన వార్తలను తాను చదివానని, జర్నలిస్టులు వార్తలు రాయడం తమ బాధ్యత కాగా, వాటిని చదివి తెలుసుకోవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు.శిక్షణ తరగతుల్లో భాగంగా, మంగళవారం ఉదయం సమాచార హక్కు చట్టం పై దిలీప్ రెడ్డి జర్నలిస్టులకు అవగాహన కల్పించారు. అనంతరం నేర వార్తలకు సంబంధించిన అంశాలపై గోవింద్ రెడ్డి శిక్షణ ఇచ్చారు. మధ్యాహ్నం సెషన్‌లో వార్తా కథనాలు, ప్రత్యేక కథనాల రచనపై దిశ ఎడిటర్ మార్కండేయ శిక్షణ అందించారు. అనంతరం ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, ఏ1, సోషల్ మీడియా అంశాలపై ముద్దం నరసింహ స్వామి జర్నలిస్టులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, టీజీ ఆగ్రో మాజీ చైర్మన్ కాసుల బాలరాజు, కామారెడ్డి టి యు డబ్ల్యూ జే అధ్యక్షులు వీర మాచినేని రజనీ కాంత్, ఐజేయు కౌన్సిల్ సభ్యులు సేపూరి వేణుగోపాల్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఏ. లతీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రాజేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు పట్నం శ్రీనివాస్, కార్యదర్శి బైరి సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్ట్ కాలనీలో పర్యటన...!**

శిక్షణ తరగతులకు ముందు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడలోని జర్నలిస్ట్ కాలనీలో పర్యటించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం, కాలనీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల మీడియా అకాడమీ చైర్మన్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు.

# నగరంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** నగరంలోని కోటగల్లిలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. నగరంలోని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూలాంగ్ చౌరస్తాలోని గోనెరెడ్డి కళ్యాణ మండపంలో వెనుక ప్రాంతంలోని కోటగల్లిలో పేకాట ఆడుతున్న సమాచారంతో పోలీసులు దాడులు చేశారు. ఈ దాడిలో 8 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.31 వేల నగదు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ దాడిలో ఏఎస్సై రవీంధర్, ఐడి పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# ఆరోగ్య విభాగాలను సందర్శించిన కమిషనర్





**జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ -- శ్రీ దేవేంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా లోని వివిధ విభాగాల సంస్థలను సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రం గాంధారి మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి ని సందర్శించడం జరిగింది. ఆరోగ్య కేంద్రం గాంధారిలో కల వసతులను పరిశీలించడం జరిగింది. ఆరోగ్య కేంద్ర భవనం నిర్మించి 46 సంవత్సరాలు అయినందున భవనం శిథిలావస్థకు చేరుకున్నందున నూతన భవన నిర్మాణానికి కావలసిన నివేదికలు పంపించమని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ కి సూచించడం జరిగింది. తర్వాత జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ దేవేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి ని సందర్శించడం జరిగింది. దేవునిపల్లి ఆరోగ్య కేంద్రంలో అందుతున్నటు వంటి జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సేవల వివరాల గురించి వైద్యాధికారి డాక్టర్ రాంబాయి ని అడిగి తెలుసుకున్నారు. టెలి మానస్ మరియు ఆయుష్మాన్ ఆరోగ్య భారత్ మరియు డిజిటల్ ఆరోగ్య సేవలో గురించి అందుతున్న సేవల వివరాల పై ఆరా తీశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగుపరచడానికి. కావలసిన ఏర్పాట్ల గురించి తగు సూచనలు చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సరఫరా చేయుచున్న మందుల గురించి వాటి వివరాలు అడిగి అవి ప్రజలకు ఏ విధంగా చేరవేయుచున్నారు. అనే విషయమై ఆరా తీశారు. మరియు మందుల నిలువ గదిని పరిశీలించి వాటిని భద్రపరిచి ఉంచిన విధానాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మరియు సిబ్బందితో మాట్లాడి ఇక్కడ అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.వీరి వెంట అడిషనల్ కలెక్టర్ ఎన్. వై. గిరి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్ దేవునిపల్లి వైద్యాధికారి డాక్టర్ రామ్ భాయి, కామారెడ్డి తహసిల్దార్ ఇతర అధికారులు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుకు పరిష్కారం





**చిన్న మల్లారెడ్డిలో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన**

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలకు సత్వర పరిష్కారం చూపే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన ముధం నరసింహులు, తండ్రి నారాయణ ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమర్పించిన ఫిర్యాదుపై అధికారులు స్పందించి గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. కామారెడ్డి ఎంపీడీఓ శ్రీ త్రివేద్ కుమార్ ఆధ్వర్యంలో చిన్న మల్లారెడ్డి గ్రామ గౌరవ సర్పంచ్ శ్రీమతి భీమయ్య లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులతో కలిసి సంబంధిత ప్రాంతాన్ని సందర్శించారు. ముందుగా ఫిర్యాదుదారుడు ముధం నరసింహులుతో అధికారులు నేరుగా మాట్లాడి, ఆయన ఎదుర్కొంటున్న సమస్యను పూర్తిగా తెలుసుకున్నారు. అనంతరం ఫిర్యాదులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యకు గల కారణాలను గుర్తించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టారు. ఫిర్యాదుదారునికి సమస్యకు సంబంధించిన వివరాలను తెలియజేసి, సమస్యను పరిష్కరించడంతో ఆయనకు తగిన ఉపశమనం కల్పించారు. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదును కేవలం కార్యాలయ స్థాయిలో కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పరిశీలన**

అనంతరం పీడీ మెప్మా శ్రీధర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా ప్రత్యేక అధికారి శ్రీ వి.బి.జి. రామ్ చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో భాగంగా చిన్న మల్లారెడ్డి గ్రామంలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలు తీరు, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలను అధికారులు పరిశీలించారు. ముందుగా గ్రామంలోని ఫారం పాండ్ ()ను సందర్శించి దాని నిర్మాణం, వినియోగం, నిర్వహణ పరిస్థితులను పరిశీలించారు. ఫారం పాండ్ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు, నీటి సంరక్షణకు చేపడుతున్న చర్యలు, నిర్మాణ నాణ్యత తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.

**అంగన్వాడీ కేంద్రంలో సేవలపై ఆరా**

అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని అధికారులు సందర్శించారు. కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సేవలు, వారి హాజరు, కేంద్రం నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న పోషకాహారం, ఇతర సంక్షేమ సేవల అమలు తీరుపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చిన్నారులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పరిశీలన తదుపరి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను అధికారులు సందర్శించి విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల సౌకర్యాలు, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలిస్తూ విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు సూచించారు.

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గ్రామంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని అధికారులు సమీక్షించారు. ప్రభుత్వ పథకాల అమలులో నాణ్యత, పారదర్శకత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా పంచాయతీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తున్న నేపథ్యంలో వాటిపై సంబంధిత అధికారులు బాధ్యతతో స్పందించి పరిష్కారం చూపాలని పేర్కొన్నారు.

**ఈ కార్యక్రమంలో ఎంపీఓ**

త్రివేద్ కుమార్, పీడీ మెప్మా శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రత్యేక అధికారి వి.బి.జి. రామ్, సర్పంచ్ భీమయ్య లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో ఎన్ హెచ్ ఆర్ సి ప్రత్యేక ప్రతినిధి పర్యటన







**ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల .. ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ**

**గాంధారి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి )** జాతీయ మానవ హక్కుల కమిషన్ న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి దేవేంద్ర కుమార్ నిమ్ మంగళవారం గాంధారి మండల కేంద్రంలో పర్యటించారు. గాంధారికి చేరుకున్న ఆయనకు ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్, తహసీల్దార్ రేణుక చౌహాన్ ఘన స్వాగతం పలికారు. పూల మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు.అనంతరం అధికారులతో కలిసి స్థానిక ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలను దేవేంద్ర కుమార్ నిమ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, విద్యార్థుల భోజన వసతులను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించిన ఆయన అక్కడి నిర్వహణ, పరిశుభ్రత లోపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ల్యాబ్‌ను మెరుగుపరిచి విద్యార్థులకు ఉపయోగకరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్‌తో కలిసి గాంధారి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్, డి ఈ ఓ మల్లికార్జున్, సూపరింటెండెంట్ డాక్టర్ సంగీత్, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంఈఓ శ్రీహరి, మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ లక్ష్మణ్ పటేల్



**పేద, బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు**

**మద్నూర్ సెప్టెంబర్ 29:(ప్రజాజ్యోతి )**డోంగ్లీ మండలం మాధన్ హిప్పిరణ గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరైన లబ్దిదారులు హాజరై తమ కార్డులను స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ పటేల్ మాట్లాడవతు ప్రజా పాలనలో భాగంగా అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు, సంక్షేమ పథకాలు సులభంగా అందే అవకాశం ఉంటుందని వెల్లి న్నాదు.నూతన స్మార్ట్ రేషన్ కార్డులు అందుకోవడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డులు కోసం ఎదురుచూస్తున్న అర్హులైన కుటుంబాలకు ప్రస్తుదం కార్డులు మంజూరు కావడం ఉపశమనంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా నూతన రేషన్ కార్డులతో పాటు అర్ధులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని. గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామ **పంచాయతీ పాలకవర్గం కృషి చేస్తుందని సర్పంచ్ తెలిపారు.**

జుక్కల్ ఎమెల్యే తోట లక్ష్మీకాంతారావు సహకారం, కృషితో మాధన్ హిప్పిరగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ లక్ష్మణ్ పటేల్ తెలిపారు. గ్రామంలో మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని వెలిన్వాడు.ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందే అర్హులైన కుటుంబాలను గురించి వారికి అవసరమైన సహకారం అందించేందుకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడ్లూ మందఅంది వెలిసారు.ఈ కార్యక్రమంలో పర్వంచ్ లక్ష్మణ్ పటేల్, ఉప సర్యంచ్, పంచాయతీ పాలక వర్గం సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ పవన్ కుమార్, గ్రామస్టులు.

# నర్సాపూర్‌లో ప్రత్యేక వైద్య శిబిరం



**పరిసరాల పరిశుభ్రతపై అవగాహన**

**గాంధారి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం గౌరారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీ మహేశ్వరి గ్రామస్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యం.



.... సొసైటీ చైర్మన్ న్యాల కంటి అబ్బన్న.
: మహాజన సభలో మాట్లాడుతున్న దృశ్యం.

**నవీపేట్: (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం 64వ మహాజన సభ సొసైటీ చైర్మన్ న్యాలకంటి అబ్బన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో సంఘ సభ్యుల సమక్షంలో యాప్ రహిత యూరియా అందించాలని అర్హత కలిగిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని రవాణా చార్జీలు ప్రభుత్వమే భరించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘాలు రైతుల సంక్షేమం కోసం పాటు పడతాయని వారు అన్నారు. కావున రైతులు సహకార సంఘ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సొసైటీ కార్యదర్శి మహేష్ కుమార్ గౌడ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యునిగా భాను గౌడ్ నియామకం.

**నవీపేట్ (ప్రజా జ్యోతి):** మండల కేంద్రానికి చెందిన భాను గౌడ్ ని జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యునిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తన సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో కార్యవర్గ సభ్యునిగా నియమించిన ఎంపీ ధర్మపురి అరవింద్ బోధన్ నియోజకవర్గ నాయకులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి, మోహన్ రెడ్డి మరియు భరత్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.



# సహకార సంఘం రైతులకు వెన్నుదన్నుగా నిలవాలి

రైతులకు వెన్నుదన్నుగా సహకార సంఘం

సకాలంలో ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు అందిస్తాం

రుణాలు నిర్ణీత గడువులో చెల్లించి సంఘం బలోపేతానికి సహకరించాలి

బహుళ ప్రయోజన కేంద్రంగా సింగిల్ విండోను తీర్చిదిద్దేందుకు చర్యలు

మహాజన సభలో పలు కీలక తీర్మానాలకు ఏకగ్రీవ ఆమోదం





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పంట రుణాలను సకాలంలో అందిస్తూ కామారెడ్డి సింగిల్ విండో సహకార సంఘం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సింగిల్ విండో చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సహకార సంఘం కార్యకలాపాలను మరింత విస్తరించడంతో పాటు, రైతులకు అందే సేవలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. మంగళవారం కామారెడ్డి సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మహాజన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై సభ్యులతో సుదీర్ఘంగా చర్చించి పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి సహకార సంఘాలు ఎంతో కీలకంగా పనిచేస్తున్నాయని అన్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సాగు పెట్టుబడుల కోసం అవసరమైన పంట రుణాలను సకాలంలో అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రైతులకు ఏ సమయంలో ఏ అవసరం ఉన్నా సహకార సంఘం ద్వారా సాధ్యమైనంత వరకు సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**రుణాలు సకాలంలో చెల్లించాలి**

సహకార సంఘం ద్వారా రైతులు తీసుకున్న రుణాలను నిర్ణీత గడువులోగా తిరిగి చెల్లించాలని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం వల్ల సంఘం ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు, ఇతర రైతులకు కూడా రుణాలు అందించే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రుణాలను క్రమం తప్పకుండా చెల్లించే రైతులకు ప్రభుత్వ పరంగా లభించే రాయితీలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు సహకార సంఘాన్ని తమ సొంత సంస్థగా భావించి దాని అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సంఘం వద్ద అందుబాటులో ఉండే సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రైతులకు రుణాలు ఇవ్వడంతో మాత్రమే సహకార సంఘం బాధ్యత ముగియదని, వ్యవసాయానికి సంబంధించిన అనేక రకాల సేవలను ఒకే వేదికపై అందించే విధంగా సంఘాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**బహుళ ప్రయోజన కేంద్రంగా అభివృద్ధి**

కామారెడ్డి సింగిల్ విండో సహకార సంఘాన్ని కేవలం రుణాల పంపిణీకి పరిమితం చేయకుండా బహుళ ప్రయోజన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలు, పెట్టుబడి సదుపాయాలు, రుణాలు, ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు తదితర అంశాల్లో మరింత విస్తృతమైన సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. రైతులు తమ సమస్యలను సంఘం దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**637 మంది సభ్యులకు ప్రయోజనం**

సహకార సంఘంలో ప్రస్తుతం 637 మంది సభ్యులు ఉన్నారని సమావేశంలో వెల్లడించారు. సంఘంలో కొత్తగా చేరిన సభ్యులకు కూడా ఎన్‌డీసీసీబీ బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మహాజన సభలో తీర్మానించారు. సభ్యులకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రైతులకు అవసరమైన సమయంలో రుణ సదుపాయం అందుబాటులో ఉంటే వ్యవసాయ పెట్టుబడులకు ఇబ్బందులు తగ్గుతాయని సమావేశంలో అభిప్రాయపడ్డారు.

**ఆదాయ, వ్యయాల నివేదిక ఆమోదం**

సహకార సంఘానికి సంబంధించిన గత ఆర్థిక సంవత్సర ఆదాయ, వ్యయాల వివరాలను మహాజన సభలో సభ్యుల ముందుంచారు. సంఘం ఆర్థిక వ్యవహారాలపై సభ్యులకు వివరాలు తెలియజేసి, ఆదాయ వ్యయాలకు సంబంధించిన నివేదికను చర్చించారు. అనంతరం నూతన బడ్జెట్ తీర్మానాన్ని మహాజన సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. సంఘం ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటిస్తూ సభ్యుల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నివేదికను మహాజన సభ ఆమోదించింది. సంఘం కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, సభ్యులకు అందుతున్న సేవలు తదితర అంశాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై చర్చ

రాబోయే 2026--27 వరి ధాన్యం కొనుగోలు సీజన్‌లో కొనుగోలు కేంద్రాల నిర్వహణకు సంబంధించిన అంశంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయడం, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం వంటి అంశాలపై చర్చ జరిగింది. కొనుగోలు కేంద్రాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన సమయంలో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

**జమా--ఖర్చుల పట్టికకు ఆమోదం**

ఏప్రిల్ 2026 నుంచి సెప్టెంబర్ 28 వరకు సింగిల్ విండో సహకార సంఘానికి సంబంధించిన జమా, ఖర్చుల పట్టికను మహాజన సభలో ప్రవేశపెట్టారు. సభ్యుల సమక్షంలో వివరాలను పరిశీలించిన అనంతరం జమా--ఖర్చుల పట్టికకు ఆమోదం తెలిపారు. సంఘం కార్యకలాపాలను మరింత పారదర్శకంగా నిర్వహిస్తూ సభ్యులకు సంబంధించిన ప్రతి అంశాన్ని మహాజన సభ దృష్టికి తీసుకువచ్చి నిర్ణయాలు తీసుకోవాలని చైర్మన్ పేర్కొన్నారు.

**రైతుల సహకారంతోనే సంఘం అభివృద్ధి**

సహకార సంఘం అభివృద్ధికి రైతుల సహకారం ఎంతో అవసరమని చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంఘం ద్వారా అందించే రుణాలు, ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే సమయంలో తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా సంఘం ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. సంఘం బలోపేతం అయితే మరింత మంది రైతులకు రుణాలు, ఇతర సేవలు అందించే అవకాశం ఉంటుందని చెప్పారు.

రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సింగిల్ విండో సహకార సంఘం ద్వారా భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను పరిష్కరించేందుకు సంఘం పాలకవర్గం, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తారని పేర్కొన్నారు.

**పలువురు డైరెక్టర్ల హాజరు**

ఈ మహాజన సర్వసభ్య సమావేశంలో సింగిల్ విండో సహకార సంఘం డైరెక్టర్లు నీలం లక్ష్మి, కుమార్ గౌడ్, గోపూరి నరసింహారెడ్డి, సాయిలు, లక్ష్మీ నరసింహులు, జగ్గా లింగం, తెడ్డు ప్రమీల, అనుమండ్ల రాజు, ఆనంద్ రావు, రాజేష్, అన్మండ్లు రమేష్, సీఈఓ సతీష్, సంఘం సిబ్బంది, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

# మండల స్థాయి సీడబ్ల్యూఎస్ఎన్ క్రీడలు ఘనంగా నిర్వహణ




**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి )** సెప్టెంబర్. 29.ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల, భవిత కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి సీడబ్ల్యూఎస్ఎన్ క్రీడా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, గ్రామ సర్పంచ్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులకు మంచి నాణ్యత కలిగిన సాక్స్‌తో పాటు స్నాక్స్‌ను ఏర్పాటు చేసి వారిని ఉత్సాహపరిచారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన్నీరు శ్రీనివాస్



**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ).** సెప్టెంబర్. 29 ఇందల్వాయి మండలంలోని అన్సన్‌పల్లి గ్రామానికి చెందిన తన్నీరు శ్రీనివాస్ అలియాస్ వాసును నిజామాబాద్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. జిల్లా బీజేపీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నియమితులైనట్టు ఆయన తెలిపారు ఈ సందర్భంగా తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఓబీసీ మోర్చా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

# హన్సన్‌పల్లి ప్లాంటేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అటవీ అధికారులు






**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 29** ఇందల్వాయి మండల కేంద్రంలోని హన్సన్‌పల్లి ప్లాంటేషన్‌ను ఎఫ్ డి వో సుధాకర్‌రావు, ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) రవిమోహన్ భట్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్‌లో పర్యటిస్తూ నాటిన మొక్కల ఎదుగుదల, వాటి సంరక్షణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు క్రమం తప్పకుండా మంచినీరు అందుతుందా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లయితే మొక్కలకు సరిపడా నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఎఫ్ఆర్ఓను ఎఫ్ డి వో సుధాకర్‌రావు కోరారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొరకు ఎమ్మెల్యే స్థల పరిశీలన



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** అర్బన్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయాలని ప్రభుత్వానికి అనేకసార్లు కోరడం జరిగిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం గుండారం శివారులో స్థలాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలకు అవసరమైన 25 ఎకరాల స్థలం అర్బన్ లో కష్టతరమవుతుందన్నారు. ఈ నేపథ్యంలో నగరానికి దగ్గరగా ఉన్న గుండారంలో పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే నగరంలోనూ మరో స్థలాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నారు. నియోజకవర్గం విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే మొదటి దశలో జిల్లాలోని అన్ని నియోజక వర్గాలకు మంజూరయ్యా యన్నారు. రెండో దశలో అర్బన్ లోనూ మంజూర య్యేలా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట రూరల్ తహసీల్దార్ వినయ్ సాగర్ ,టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ రవీందర్,బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ,జ్యోతి మురళి, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

డాక్టర్ వంశీ కృష్ణ,గుండె వైద్య నిపుణులు.

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆర్మూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాజ్యోతి,ఆర్మూర్ సెప్టెంబర్ 29:** ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్మూర్‌లోని క్రిష్ణ కార్డియాక్ కేర్ సెంటర్‌లో ప్రజలకు ఉచిత గుండె వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. గుండె వైద్య నిపుణుడు డాక్టర్ కొట్టూరు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలకు ఉచిత వైద్య సంప్రదింపులతో పాటు గుండెకు సంబంధించిన పలు పరీక్షలను నిర్వహించారు.శిబిరంలో గుండె విద్యుత్ స్పందన పరీక్ష, ద్విమితీయ ప్రతిధ్వని పరీక్ష తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. సాధారణంగా సుమారు రూ.3 వేల వరకు ఖర్చయ్యే ఈ పరీక్షలను ప్రజలకు ఎలాంటి రుసుము లేకుండా అందించారు. గుండె సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సలహాలు పొందేలా ప్రజలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కొట్టూరు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. గుండె జబ్బులపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స పొందేలా ప్రోత్సహించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు చెప్పారు.అధిక రక్తపోటు, మధుమేహం ఉన్నవారు గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వైద్యులు సూచించిన మందులను మధ్యలో నిలిపివేయకుండా క్రమం తప్పకుండా వాడాలని సూచించారు.మద్యపానం, ధూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సమతుల ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ తగినంత శారీరక శ్రమ చేయాలని చెప్పారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకుని ప్రశాంతమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధిక చెమటలు, తల తిరగడం, చేతులు లేదా దవడ వైపు నొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గుండె జబ్బులను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించి, గుండె ఆరోగ్యంపై విలువైన సూచనలు అందించిన డాక్టర్ కొట్టూరు వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.



# బదిరులకు అండగా ఉంటా



.అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని బదిరులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. డెఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బధిరులకు మేథోశక్తి ఎంతో ఉంటుందన్నారు. సామాన్యులకు ధీటుగా పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్ళడం అభినందనీయమన్నారు. బదిరులుగా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడటం సంతోషంగా ఉందన్నారు. లోపాన్ని పట్టించుకోకుండా తమ పని తాము చేసుకుంటూ పోవాలని విజయం వరిస్తుందన్నారు. కార్యక్రమంలో డెఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి మహేష్,19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ,జ్యోతి మురళి, తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన టీఎన్జీవో నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** పీసీసీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను టీఎన్జీవోస్ నిజామాబాద్ జిల్లా పక్షాన హైదరాబాద్ లోని వారి స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై చర్చించి వినతి పత్రం అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సెక్రటేరియట్ అధికారులతో చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సంజీవయ్య, జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, వినయ్ కుమార్, కదారి జనార్ధన్, సామ్యూల్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలిచ్చింది

**కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే**

**బిజెపి కిసాన్ మోర్చా సైకిల్ ర్యాలీలో ఎమ్మెల్యే ధన్ పాల్**





నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారులు పై వచ్చిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్ర మంగళవారం నిజామాబాద్ అర్బన్ కు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ సాక్షిగా రైతులకు అనేక హామీలు ఇచ్చి ఒకటి నెరవేర్చలేదని మండిపడ్డారు. రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ రైతు భరోసా, భూమిలేని రైతు కూలీలకు వేల ఆర్థిక సాయం, రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే ఉంటుందని, వరి క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని చెప్పి విస్మరించిందన్నారు. కేవలం రైతులనే కాకుండా మహిళలకు, యువతీ యువకులకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎల్ నినో ప్రభావం రాష్ట్రం పై తీవ్రంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించిన పట్టించుకోలేదన్నారు. సమయం దాటిన తర్వాత ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని చెప్పడం విడ్డూరమన్నారు. అప్పటికే రైతులు వరి వేసుకున్నారని గుర్తు చేశారు. ఫ్యూచర్ సిటీ, పోసి ప్రక్షాళన అంటూ లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారు కానీ రైతులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ వ్యవహరించిన మాదిరిగానే కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని పథకాల్లో తన వాటాన్ని ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తామే చేస్తున్నట్లు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో బోధన్ నుంచి జగిత్యాల వరకు 320 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ చేపట్టడం అభినందనీయమని చెప్పారు కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, హరీష్ రెడ్డి, సుగంధం హరీష్, పద్మా రెడ్డి, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, బంటు రాము, మల్కాయి మహేందర్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, ఓబీసీ మోర్చరాష్ట్ర ప్రతినిధి స్వామి యాదవ్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు వనిత, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జస్పాల్ సింగ్,యువ మోర్చ రాష్ట్ర సహా కోశాధికారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేని పథకాలు తెలంగాణలో అమలు : ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి

**సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా తెలంగాణ ప్రగతి**

**తెలంగాణ అభివృద్ధిని బీజేపీ అడ్డుకుంటుంది**

**ఇక్కడి ఓట్లతో గెలిచినా బీజేపీ గుజరాత్ పాట పాడుతుంది**

**అభివృద్ధి పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదు**

**వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ చిల్లర రాజకీయాలు**

**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి స్పష్టం చేశారు.ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో బీజేపీ రాజకీయ వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒకవైపు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే, మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే రెండు అంశాలను జోడెద్దుల్లా సమన్వయం చేసుకుంటూ తెలంగాణ ప్రగతి ప్రయాణం కొనసాగుతోందన్నారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని భూపతి రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను పేదలకు అందించామని, నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా వేల కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలను అందిస్తూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే బృహత్తర లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడంతో పాటు స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించామని తెలిపారు.ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుంటే, వాటిని స్వాగతించాల్సిన ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డంకులు సృష్టించడం దురదృష్టకరమన్నారు.

**తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి.. ఇతర రాష్ట్రాల పాట పాడటమా?**

తెలంగాణ ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా గెలిచిన బీజేపీ ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సింది పోయి, గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల రాజకీయ ఎజెండాను ఇక్కడ వినిపించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

తెలంగాణ ప్రజలు తమకు అప్పగించిన బాధ్యతను గుర్తించి రాష్ట్ర హక్కుల కోసం పోరాడాల్సిన నాయకులు, రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తూ రాజకీయ ప్రదర్శనలకు దిగడం వారి రాజకీయ వైఖరిని తెలియజేస్తోందన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యానికి ఇక్కడి బీజేపీ ఎమ్మెల్యే గా ధన్ పాల్ సూర్యనారాయణ, ఎంపీ అరవింద్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

ప్రభుత్వం తన పనితీరుపై ప్రజలకు సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉందని, ప్రజలే తమకు అంతిమ నిర్ణేతలని పేర్కొన్నారు. అయితే బీజేపీ నాయకులకు సమాధానం చెప్పాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, తమ పాలనకు ప్రజలే సాక్ష్యమని స్పష్టం చేశారు.

**తెలంగాణ ఆదాయంతో ఇతర రాష్ట్రాలకు లబ్ధి.. రాష్ట్రానికి మాత్రం అన్యాయం**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నిధులు, ప్రాజెక్టుల విషయంలో వివక్ష చూపుతోందని భూపతి రెడ్డి ఆరోపించారు. తెలంగాణ నుంచి ఆదాయం సమకూర్చుకుంటూ, ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలన్న రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కేంద్రం పట్టించుకోవడం లేదని, రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన ప్రయోజనాలను సాధించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంటే, ఆ అడుగులకు అడ్డుపడే విధంగా బీజేపీ వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించకుండా, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం ఆ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.

**వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే రోడ్లపై ధర్నాలు**

ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, సంక్షేమ పథకాల పురోగతి, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించాల్సిన సమయంలో బీజేపీ నాయకులు అనవసర రాజకీయ వివాదాలను తెరపైకి తీసుకువస్తున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను, తెలంగాణకు చేసిన అన్యాయాన్ని ప్రజలు ప్రశ్నించకుండా పక్కదారి పట్టించేందుకే రోడ్లపైకి వచ్చి ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, హక్కుల కోసం బీజేపీ నాయకులు పోరాడాలని హితవు పలికారు.

**ప్రజలే తగిన సమాధానం చెబుతారు**

రాజకీయ విమర్శలు, ఆందోళనలతో ప్రజలను ఎక్కువకాలం తప్పుదోవ పట్టించడం సాధ్యం కాదని భూపతి రెడ్డి అన్నారు. లిప్రజలు ప్రతి అంశాన్ని నిశితంగా గమనిస్తున్నారని, ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారు.. ఎవరు రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్నారోలివారికి స్పష్టంగా తెలుసన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తుందని తెలిపారు. బీజేపీ నాయకుల రాజకీయ డ్రామాలకు ప్రజలే తగిన సమయంలో గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి స్పష్టం చేశారు.

## మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 3కే వాక్‌థాన్





**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** : వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ ఆధ్వర్యంలో 3కే వాక్‌థాన్ నిర్వహించారు. మంగళవారం ఉదయం నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా నుంచి ఎల్లమ్మ గుట్ట లో మెడికవర్ హాస్పిటల్స్ వరకు ఈ వాక్‌థాన్ కొనసాగింది. వాక్ థాన్ ను మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా. సందీప్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. సందీప్ రావు మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రతిరోజు నడక, వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చని తెలిపారు. కార్డియాలజిస్ట్ డా.జగదీష్ చంద్ర బోస్ మాట్లాడుతూ గుండె సంబంధిత సమస్యలు నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా వైద్యులను సంప్రదించాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్డియో థొరాసిక్ సర్జన్ డా.రాకేష్ మాట్లాడుతూ గుండె జబ్బుల పై ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతో అవసరమని తెలిపారు. సెంటర్ హెడ్ కె.స్వామి మాట్లాడుతూ ప్రజల్లో గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ఈ వాక్‌థాన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో అన్ని ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ వాక్ థాన్ లో కార్డియాలజిస్టులు డా.రవికిరణ్, డా.వరీస్అలీ, సతీష్, యూరాలజిస్ట్ తో పాటు ఇతర వైద్యులు, మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## 30 ఏళ్ల నిరీక్షణకు తెర.. చంద్రవ్వకు నీటి సౌకర్యం, బాత్రూం ఏర్పాటు చేసిన గడ్కోల్ సర్పంచ్ సంద్ర లతా శంకర్

**మానవతా దృక్పథంతో ముందుకొచ్చిన 2026 పాలకవర్గం**



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో గత 30 ఏళ్లుగా చర్చిలో నివసిస్తున్న కోమటి చంద్రవ్వకు ఎట్టకేలకు ఊరట లభించింది. ఇన్నేళ్లుగా ఎంతోమంది సర్పంచులు మారినా ఆమె జీవన పరిస్థితుల్లో మాత్రం పెద్దగా మార్పు రాలేదు. ముఖ్యంగా తాగునీటి కోసం చంద్రవ్వ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆమె పడుతున్న అవస్థలను గుర్తించిన 2026 పాలకవర్గం మానవతా దృక్పథంతో స్పందించింది.చంద్రవ్వకు ప్రత్యేకంగా వాటర్ సప్లై సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంతో నీటి కష్టాలకు పరిష్కారం లభించింది. అదేవిధంగా ఆమెకు అవసరమైన బాత్రూంను కూడా నిర్మించి అందించారు. ఏళ్ల తరబడి ఎదురుచూసిన కనీస వసతులు ఇప్పుడు అందుబాటులోకి రావడంతో చంద్రవ్వ ఆనందం వ్యక్తం చేశారు.పేదలు, నిరుపేదల సమస్యలను గుర్తించి పరిష్కరించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. చంద్రవ్వ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే స్పందించిన పాలకవర్గాన్ని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లతా శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన పాలకవర్గ సభ్యులకు చంద్రవ్వ ధన్యవాదాలు తెలిపారు. 30 ఏళ్లుగా మారని తన జీవితంలో ఇప్పుడు కనీస సౌకర్యాలు అందడం సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతులు కల్పించడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని గ్రామస్తులు అన్నారు. చంద్రవ్వకు నీరు, బాత్రూం సౌకర్యం కల్పించడం గ్రామ పాలకవర్గం సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది. ఈ చర్యతో గ్రామంలో 2026 పాలకవర్గంపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## బస్తీ దవఖానా టీహబ్ ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ వో



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ పట్టణంలోని మిర్చి కాంపౌండ్ లోని బస్తీ దవఖానా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలోని టార్గెటివ్ కేర్, తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి రాజశ్రీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ దవఖానా ఔషధారణ స్టాకు రిజిస్టర్, ఔషధాల పంపిణీ రికార్డులను, ఎన్ సి డి స్క్రీనింగ్ రికార్డులను, ఫాలో అప్ రిజిస్టర్ లను, హాజరు పట్టికను, రిఫరల్ సర్వీసెస్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఔషధారణ స్టాక్ రిజిస్టర్ పంపిణీ రిజిస్టర్లు ఇతర రికార్డులు అసంపూర్తిగా ఉండరాదని ,జీవనశైలి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు వంద శాతం పూర్తి చేయాలని, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, దవఖానాకి వచ్చే రోగులతో మర్యాదగా గౌరవంగా ప్రవర్తించాలన్నారు. ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి ఆవరణలోని పాలియేటివ్ కేర్ సెంటర్ ను సందర్శించి నొప్పి నివారణ మందులు అందుబాటులో ఉండాలని, నర్సింగ్ కేర్, స్టాఫ్ డ్యూటీ రోస్టర్ అనుగుణంగా విధులు నిర్వహించాలని, సమయానికి విదులకు హాజరుకావాలన్నారు. అదేవిధంగా తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ షాంపుల్స్ సేకరణ పెంచాలని, ఏజెంట్స్ స్టాక్ పొజిషన్ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఔషదాలని అందుబాటులో ఉంచాలని, రిపోర్టులను సమయానికి రోగులకు చేరవేయాలని సిబ్బందికి తెలియజేశారు. తనిఖీ సమయంలో బస్తీ దవఖానా సిబ్బంది, పాలియేటివ్ కేర్ నందు డాక్టర్ చైతన్య, టీ హబ్ వైద్యురాలు డాక్టర్ దివ్య వైద్య సిబ్బంది ఉన్నారు

## గడప గడపకు గణపతి మండపం



**. . . ఆత్మీయ ఆహ్వాన పత్రిక విజయవంతమైన తొలి దశ**

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** : ప్రతి కుల సంఘంలోని యువత గణపతి, దుర్గామాత, ఇతర సామాజిక, ధార్మిక ఉత్సవాల్లో పాల్గొంటూ హిందూ సమాజానికి ఉపయోగపడే అమూల్యమైన అంశాలను తెలియజేసి సమాజంలో చైతన్యం తీసుకురావాలని గడప గడపకు గణపతి మండపం ద్వారా ఆత్మీయ ఆహ్వాన పత్రికను అందజేసినట్లు గణపతి, దుర్గామాత ఉత్సవాల ఫౌండర్ డా.వినయ్ భాస్కర్ తెలిపారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం నుంచి పూజింపబడిన అక్షింతలు, కుంకుమ, విభూతితో కూడిన ఆత్మీయ ఆహ్వాన పత్రికను దాదాపు 400 గణపతి మండపాల ద్వారా 6,000కు పైగా కుటుంబాలకు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డా. వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఆత్మీయ ఆహ్వాన పత్రిక ప్రధాన లక్ష్యం మండపాల సంఖ్య తగ్గాలి, మండపాల్లో భక్తుల సంఖ్య పెరగాలి, మట్టి వినాయకులను ప్రోత్సహించాలి, మన సంస్కృతి,సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాలు జరగాలన్నారు. ఈ దిశగా తొలి దశలో కార్యక్రమం విజయవంతమైందన్నారు. నిజామాబాద్, జగిత్యాల, కమ్మర్‌పల్లి, నిర్మల్, హైదరాబాద్, సికింద్రాబాద్, అంబర్‌పేట్, వారసిగూడ, సైదాబాద్, దిల్‌సుఖ్‌నగర్ తదితర అనేక ప్రాంతాల్లో ఈ ఆహ్వాన పత్రికా కార్యక్రమంలో యువత, మండప నిర్వాహకులు, సమాజ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఆహ్వాన పత్రికను రాజాసింగ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరెడ్డి, ఖైరతాబాద్ గణపతి మండప నిర్వాహకులు రాజ్‌కుమార్ తదితర ప్రముఖులకు కూడా అందించినట్లు తెలిపారు. కుల సంఘాలు కేవలం తమ కుల ప్రయోజనాలకే పరిమితం కాకుండా, ధర్మ పరిరక్షణ,సామాజిక సఖ్యత, ఆత్మీయ సంబంధాల నిర్మాణంలో కూడా ముందుండాలి అనే ఉద్దేశంతో వంజరి సంఘం ఈ కార్యక్రమాన్ని ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించిందన్నారు.ఈ ప్రయత్నం వంజరి సంఘానికే పరిమితం కాకుండా, ప్రతి కుల సంఘం మరియు ప్రతి సమాజం ఇలాంటి కార్యక్రమాలను చేపట్టేందుకు ఒక మార్గదర్శకంగా నిలవాలి అనే ఆశయంతో ముందుకు సాగుతోందన్నారు. రేపటి సమాజం కోసం మన బాధ్యత, భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి?సమర్థవంతంగా నిర్వహిస్తూ కులసంఘాల ద్వారా ధర్మసేవకు కృషి చేసిన డాక్టర్ విజయభాస్కర్ ని రవీంద్ర యూత్, వంజరి యూత్ ఘనంగా సన్మానించారు.

## బోధన్ లో సంక్షేమ పథకాల పండుగ...

**రేషన్ స్మార్ట్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...**





**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 29..**ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా మంగళవారం బోధన్ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం లో సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హొందాన్ తో కలిసి ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, పేద కుటుంబాల ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఆర్డీఓ విజయకుమారి, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ, వైస్ చైర్మన్ మీర్ ఇలియాజ్, టీపీసీసీ అధికార ప్రతినిధి గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రష్యాలో చిక్కుకున్న వారిని రప్పించేందుకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ప్రత్యేక చొరవ

సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే సలహాతో సీఎం ప్రవాసీ ప్రజావాణి'ని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు

రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ ప్రాంతంలో రష్యా సైన్యంలో పనిచేస్తున్నట్లు కుటుంబాల ఆరోపణ








**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన నలుగురు వ్యక్తులు ఉపాధి కోసం రష్యా వెళ్లి, మోసపూరితంగా రష్యా సైన్యంలో పనిచేయాల్సిన పరిస్థితిలో చిక్కుకున్న వారిని తిరిగి స్వదేశానికి రప్పించేందుకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఎమ్మెల్యే సలహా మేరకు బాధిత కుటుంబ సభ్యులు వారిని సురక్షితంగా రక్షించి భారత్‌కు తిరిగి తీసుకురావాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు.

**రష్యాలో చిక్కుకున్న వారిలో ;**

భుక్యా రవీందర్ (నల్లగుట్ట తండా--మునిపల్లి, జక్రాన్‌పల్లి), సిర్సు అశోక్ (ఒడ్డెర కాలనీ--పెద్ద వాల్గోట్, సిరికొండ), మెగావత్ ప్రకాష్ (చెరువు తండా--దమ్మన్నపేట, ధర్పల్లి), (ఈ ముగ్గురు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం) మహమ్మద్ అఫ్జల్ ఖాన్ (తడ్కోల్, బాన్సువాడ) ప్రస్తుతం రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ ప్రాంతంలోని యుద్ధభూమిలో చిక్కుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.కుటుంబ సభ్యులతో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలు, సీఎం ప్రజావాణి ఇన్‌చార్జి గద్వాల్ విజయలక్ష్మి, స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. విద్యాసాగర్ మాట్లాడారు. రష్యా సైన్యంలో చిక్కుకున్న నలుగురికి అవసరమైన దౌత్య సహాయం అందించి, వారి సురక్షిత విడుదలకు చర్యలు తీసుకోవాలని జీఏడీ ఎన్నారై అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మాస్కోలోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

తమ కుటుంబ సభ్యులను స్వదేశానికి రప్పించేందుకు కృషి చేస్తున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సీఎం ప్రవాసీ ప్రజావాణి లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్లు గంగుల మురళీధర్ రెడ్డి, మహమ్మద్ బషీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రభుత్వా ముఖ్య సలహాదారు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 29.**ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అందించడమే లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు, గౌరవ బోధన్ ఎమ్మెల్యే శ్రీ సుదర్శన్ రెడ్డి గారు అన్నారు.మంగళవారం నాడు ఆయన బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పారిశుధ్యం, మౌలిక వసతులపై వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు విన్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. ఆసుపత్రిలో మెరుగుపరచాల్సిన వసతులపై ప్రభుత్వం తరపున తక్షణ చర్యలు తీసుకుని నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (××ఎఫీఔ) గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డా. కవితా రెడ్డి గారు, ఆర్డీవో శ్రీమతి విజయకుమారి గారు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాహుల్ గారు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్గ పోరాటాల ద్వారానే కుల వ్యవస్థను కూల్చుదాం

ఏఐయుకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్.

వర్గ పోరాటాల ద్వారానే కుల వ్యవస్థను కూల్చుదాం అని అఖిల భారత ఐక్యరైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్ అన్నారు





**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామం లో పిడిఎస్ - పి వై ఎల్ - పి ఓ డబ్ల్యు ల ఆధ్వర్యంలో సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 154 సంవత్సరాల సందర్భంగా కుల నిర్మూలన సధస్సు ను ఏఐపికెఎంఎస్ జిల్లా ప్రాధాన కార్యదర్శి ఇ రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో అఖిల భారత ఐక్యరైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్ మాట్లాడుతూ మహారాష్ట్రలో మహాత్మ జ్యోతిరావు బాపులే 1873లో సత్యసోధక్ సమాజ్ సంస్థను ఏర్పాటు చేసి, శూద్రులు, అతిశూద్రులు విద్యకు దూరం కావడం వలన కుల వ్యవస్థలో బానిసలుగా మారారు అని పులే నమ్మారు. క్రాంతి జ్యోతి సావిత్రి భాయి పూలే అనగారిన వర్గాల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేశారు. పూలే, సావిత్రిబాయి నిమ్న కులాల వారికి సమాన హక్కులు కల్పించడం, దోపిడి పీడనకు వ్యతిరేకంగా పోరాడారు. అంటరానితనంపై దళిత సామాజిక వర్గాల ప్రజలను ఐక్యం చేసి లింగ వివక్షతపై మంచి నీటి సమస్యలపై పోరాడారు. గులాంగిరి గ్రంథం! ద్వారా సమాజంలో కుల వివక్షత బానిసత్వానికి ఏ విధంగా దారితీసిందో చారిత్రక ఆధారాలతో ఎండగట్టారు. తమిళనాడులో ద్రావిడ ఉద్యమ పితామహుడుగా పేరొందిన తంతై జుఎ రామస్వామి 1879 -1973 కుల నిర్మూలనకు హేతుబద్ధమైన విప్లవాత్మక మార్గాలను ఎంచుకున్నారు. 1925లో కులాధిపత్యాన్ని మూఢనమ్మకాలను అంతం చేయడానికి వెనుకబడిన వర్గాలలో ఆత్మగౌరవ ఉద్యమాలు చేపట్టారు. పేర్ల నుండి కుల గుర్తింపు తొలగింపు ఆత్మగౌరవ వివాహాలు వంశపార పర్య విద్య పై పోరాటాలు చేశారు. కేరళలోని వైకోం ఆలయ వీధుల్లో దళితుల నడకపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయడానికి పోరాటం చేసి విజయం సాధించారు. శతాబ్దాల కాలం నుండి సమాజంలో కుల నిర్మూలన కొరకు అనేక సంస్కరణ ఉద్యమాలు జరిపినప్పటికీ వేల సంవత్సరాల నుండి వేళు ్లనికొని ఉన్న కుల వ్యవస్థ మారలేదు.

కార్ల్ మార్ఛ్ భారతదేశంలో కుల వ్యవస్థ పై దాని నిర్మూలనపై తన చారిత్రక భౌతికవాదం సిద్ధాంతం ఆధారంగా విశ్లేషణ చేశారు. 1853లో ది ఫ్యూచర్ రిజల్ట్స్ ఆఫ్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా అనే వ్యాసంలో మరియు తన ప్రసిద్ధ గ్రంథంలో దాస్ క్యాపిటల్ లో కుల వ్యవస్థ గురించి రాశారు. కుల వ్యవస్థ అనేది కేవలం మతపరమైన నమ్మకం కాదు, అది ఆర్థిక పునాది కలిగిన వంశపారపర్య శ్రమ విభజన అన్నారు. ఉత్పత్తి సాధనాలతో మరియు సాంకేతికలో మార్పులు వచ్చినప్పుడు పాత శ్రమ విభజన ( కులం) దానంతట అదే బలహీనపడుతుందని మార్ఛ్ అన్నారు. నేటి పెట్టుబడి దారి సమాజంలో మార్క్సిజం , లేనింజం, మావో ఆలోచన విధానం సిద్ధాంతంతో వర్గ పోరాటం ద్వారానే కుల వ్యవస్థ అంతం అవుతుందని గౌస్ అన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఐ (యంల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు్రా రామకృష్ణ, సిపిఐ (యంల్ ) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి దీ దేవారం, సిరికొండ ధర్పల్లి మండల సంయుక్త కార్యదర్శి = రమేష్ లు, అధ్యక్షత వహించిన ఇ రమేష్, వేదిక పై ఆశీనులు ఆయినా గడ్కోల్ గ్రామ కార్యదర్శి ఎం లింబాద్రి, జిల్లా ఉపాధ్యక్షులు కె రాజేశ్వర్ జిల్లా ప్రధానకార్యదర్శి దీ బాబన్న, జిల్లా నాయకురాలు్రా రమ, , సిరికొండ మండల ప్రధాన కార్యదర్శి ఇ జమున, పాల్గొన్న డివిజన్ కార్యదర్శి ఆర్ పుష్పలత, మండల అధ్యక్షురాలు బి లావణ్య, సిపిఐ (యంల్ )మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్,బి కిషోర్, ఎం నారగౌడ్, పి ఓ డబ్ల్యు,నాయకురాలు ఎస్ గంగామణి, టి యు సి ఐ జిల్లా సహాయకార్యదర్శి ఎం అనీస్, జిల్లా నాయకులు ఎస్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# 8బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ ని కలిసిన టీ జే ఎం.యు నాయకులు




**ప్రజాశక్తి బోధన్ సెప్టెంబర్ 29.** బోధన్ పట్టణంలోని ఆర్టిసి నియమను కలిసిన టిఎంజేసి నాయకులు ఆర్టీసీని మిలనం కాకుండా చేసే బాధ్యత మాది కాబట్టి ఆర్టీసీ డిపోలలో ఉన్న బస్సులను నువ్వు నచ్చుతామనిమేము నడుపుతామని అలాగే మాక్కూడా ఈసారి డీజే ఎం. యు వారిని కలుపుకుని మాకు మద్దతు ఇవ్వాలని డిపో మేనేజర్కు క లిసి మాట్లాడారు డిపో సెక్రెటరీ జీకే ప్రసాద్ నీ కలవడం జరిగింది డిపో సెక్రెటరీ జీకే కల వడం జరిగింది వర్కింగ్ ప్రెసిడెంట్గా మహేష్ మరి ఇతరసంఘ నాయకులు డిపో మేనేజర్ ని కలిసి ఆర్టిసి డిపోను విరణం చేయకుండా తెలంగాణను సపరేట్గా నడుపుతామని ఆరు ఆవేదన వ్యక్తం చేశారు

# కవిత ఓటు ఎవరికి చేటు



**హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. కవిత పోటీ చేయడం వల్ల ఏ పార్టీకి లాభం? ఎవరికి నష్టం? అసలు కవిత పార్టీ అనుకున్న స్థాయిలో ఓట్లను సాధిస్తుందా? అన్న దానిపైన ప్రస్తుతం చర్చ జరుగుతుంది. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ, తర్వాత జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లోనూ తెలంగాణ రక్షణ సేన అభ్యర్థులు బరిలో ఉంటారని కవిత ప్రకటించారు. దీంతో ఎవరి ఓట్లకు గండి కొట్టనున్నారన్న హాట్ టాపిక్ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో నడుస్తుంది. కల్వకుంట్ల కవిత తన సరికొత్త రాజకీయ ప్రయాణంలో 'సామాజిక తెలంగాణ' సాధించడమే తన ప్రధాన లక్ష్యం అని ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత, ఆమె తెలంగాణ రక్షణ పేరుతో సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆశించిన ఆశయాలు నెరవేరలేదని, భౌగోళిక తెలంగాణ సిద్ధించినప్పటికీ సామాజిక తెలంగాణ ఇంకా సాకారం కాలేదని ఆమె పేర్కొన్నారు.ఆమె తన కొత్త పార్టీ ద్వారా ఎన్నికల్లో పోటీ చేసి ఏమి చేయాలనుకుంటున్నారనే దానికి సంబంధించిన ముఖ్యమైన ఐదు గ్యారెంటీలు కూడా ప్రకటించారు. ప్రైవేట్ స్కూళ్లలో సైతం నాణ్యమైన, ఉచిత విద్యను అందించడం. దీర్ఘకాలిక వ్యాధులతో సహా అన్ని రకాల రోగాలకు పూర్తి ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించడం. యువతలో స్వయం ఉపాధి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లకు తగిన నిధులు అందించడం. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతులకు ప్రత్యేక సహాయక డెస్క్‌లను ఏర్పాటు చేసి, 'రైతే రాజు' అనే నినాదాన్ని నిజం చేయడం.వెనుకబడిన తరగతులకు, మహిళలకు, యువతకు రాజకీయంగా, సామాజికంగా సమాన అవకాశాలు కల్పించడం వంటి నినాదాలతో ఎన్నికలకు కవిత పార్టీ వెళ్లనుంది.. ఆమె నాయకత్వంలోని పార్టీ రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థలు, ఉప ఎన్నికలతో పాటు 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ పూర్తిస్థాయిలో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాలను సృష్టించడం తమ లక్ష్యమని ప్రకటించారు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు మరియు ఖైరతాబాద్ ఉప ఎన్నికల వంటి స్థానిక పోరులో అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా ప్రజాక్షేత్రంలో తమ పట్టును బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నారు.రాష్ట్ర హక్కుల పోరాటం: కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో రాష్ట్రాలకు సమాన అధికారాలు ఉండాలని, ప్రజాస్వామ్య ఫ్రంట్‌గా ఏర్పడి ప్రజల నిజమైన ఆకాంక్షల కోసం పోరాడాలని కవిత లక్ష్యంగా పెట్టుకున్నారు. తమ అభ్యర్థులు ఖచ్చితంగా బరిలో ఉంటారని, అయితే ఎన్నికల్లో గెలుపోటములను పక్కన పెట్టి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా తాను ప్రచారంలో పాల్గొంటానని చెప్పారు. మరొకవైపు తన కుటుంబ ఆస్తుల వివరాలను ప్రతి ఏడాది ప్రకటించాలని కవిత నిర్ణయించుకోవడం మరొక విశేషం. మొత్తం మీద ఎవరి ఓట్లకు కవిత గండి కొడతారన్నది రానున్న కాలంలో తేలనుంది

# సరికొత్త రికార్డు క్రియేట్ చేస్తున్న రియల్ ఎస్టేట్

**హైదరాబాద్ :** ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మక ఏడవ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ కు హైదరాబాద్ నగరం ఆతిథ్యమిచ్చి సరికొత్త రికార్డు సృష్టించింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ అంతర్జాతీయ సదస్సు భారతదేశంలో జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. 2026 సెప్టెంబర్ 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ గ్లోబల్ ఈవెంట్‌కు అమెరికా, యూకే, యూఏఈ, సింగపూర్ సహా ప్రపంచవ్యాప్తంగా 35కు పైగా దేశాల నుంచి 1500 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు, పరిశ్రమల అధినేతలు, డెవలపర్లు , గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ నిపుణులు హాజరయ్యారు.ది డోర్ టు వాట్ హ్యాపెన్స్ నెక్స్ట్ అనే ప్రధాన థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సులో రియల్ ఎస్టేట్ రంగంలో రాబోయే ఊహించని మార్పులు, ప్రపంచ ఆర్థిక ప్రాధాన్యతలు , అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహంపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ప్రాప్‌టెక్ , డీప్‌టెక్, సుస్థిర పర్యావరణ అభివృద్ధి వంటి కీలక అంశాలపై అంతర్జాతీయ నిపుణులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సదస్సు కేవలం చర్చలకే పరిమితం కాకుండా.. అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్, ప్రాప్‌టెక్ అండ్ ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో అనే మూడు ప్రధాన విభాగాలు ఒకే వేదికపై కొలువుదీరి సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ చారిత్రాత్మక వేదికపై నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్-ఇండియా చైర్మన్ సుమంత్ రెడ్డి ప్రస్తుతం భారతదేశానికి చెందిన డెవలపర్లు, రియల్టీ నిపుణులు ,మౌలిక వసతుల ప్రాజెక్టులు అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో రూపుదిద్దుకుంటున్నాయని అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఐఆర్ఈసీ సదస్సు భారతీయ రియల్ ఎస్టేట్ సత్వర పురోగతిని, మన దేశ నిర్మాణ రంగ సామర్థ్యాన్ని ప్రపంచ వేదికపై సగర్వంగా చాటిచెప్పేందుకు ఒక ఉత్తమ వేదికగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే ఎఫీఇఅ 2026 చైర్ శైలేందర్ సింగ్ ప్రపంచ రియల్ ఎస్టేట్

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967